క్లుప్తంగా

రోడ్డు నిబంధనలు పాటించాలి



వాహనాలను సీజ్ చేస్తున్న పోలీసులు

ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై సునీల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. నంబర్ ప్లేట్లు సరిగా లేని 15 బైక్‌లను సీజ్ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌ల పరిశీలన



పరిశీలిస్తున్న తహసీల్దార్ సవాయ్‌సింగ్

బేల: మండలంలోని సాంగిడి, మణియార్‌పూర్, బెదోడ గ్రామాల్లోని పోలింగ్‌బూత్‌లను గురువారం మండల తహసీల్దార్ సవాయ్‌సింగ్ పరిశీలించారు. పోలింగ్‌బూత్‌లలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేటాయించిన బూత్ నంబర్లు రాయించడం, విద్యుత్, ర్యాంప్ సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారాయణ, ధరణి ఆపరేటర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి



కలషాన్ని ప్రిన్స్‌పాల్‌కు అందజేస్తున్న విద్యార్థి

బోథ్: అమలరుల త్యాగాలు మరువలేనివని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజనాల శ్రీనివాస్ అన్నారు. గురువారం కలష యాత్రలో భాగంగా నాదేశం.. నామట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పొందించుకోవాలన్నారు. మట్టిని సేకరించి ఢిల్లీలో నిర్మించే స్మృతి వనానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్, కార్తీక్, ముత్యం, సతీష్, ప్రసాద్, స్వామి, మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలి

ఆదిలాబాద్: నాదేశం.. నామట్టి కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమృత కలష కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులు వారి ఇంటి నుంచి సేకరించిన మట్టిని కళాశాలలోని ఎన్ఎస్ఎస్ పీవోలకు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దయాకర్, అష్రఫ్ అలీ, అధ్యాపకులు రఘునాథ్, అనిత, ప్రతాప్ సింగ్, జోత్స్న, నరసింహారావు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

బోథ్: మండలంలోని గుట్టపక్కతండా గ్రామానికి చెందిన హరిసింగ్‌కు చెందిన ఆవుపై గతంలో చిరుత దాడి చేసింది. ఈ దాడిలో ఆవు చనిపోయింది. కాగా హరిచంద్‌కు నష్టపరిహారం కింద మంజూరైన రూ.12 వేల చెక్కును అటవీ శాఖ అధికారులు గురువారం అందజేశారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్సై సునీల్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడులు చేసి, రూ. 22 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలించినా.. కేసులు నమోదు చేస్తామన్నారు.

'కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి'

ఖానాపూర్: కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని బావాపూర్(ఆర్), బావాపూర్‌తండా, సింగాపూర్ గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకం కేసీఆర్ కుటుంబం ధనదాహం తీర్చే కమీషన్ల దందాగా మారిందన్నారు. కార్యక్రమంలో దయానంద్, నిమ్మల రమేష్, యూసుఫ్‌ఖాన్, గంగనర్సయ్య, మజీద్ పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్తున్న చిన్నారులు



ఉట్నూర్‌రూరల్: బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు



నేరడిగొండ: కోలాటం వేస్తున్న విద్యార్థినులు

ముందస్తు బతుకమ్మ సంబురాలు

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే బతుకమ్మ ఉత్సవాలను గురువారం జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ఉండడంతో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. చిన్నారులు బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ అలరించారు. తలమడుగు మండలం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతూ.. సంబురాలు జరుపుకున్నారు. విద్యార్థులు బతుకమ్మ పాటలకు నృత్యం చేస్తూ.. సందడిగా గడిపారు. నార్నూర్ మండలంలోని జామ్‌డా బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. బజార్‌హత్నూర్ మండలంలోని ఆదర్శ పాఠశాల, ఎస్వీ పాఠశాల, శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బతకమ్మ సంబురాలను జరుపుకున్నారు. ఇంద్రవెల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. జైనథ్ మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ పాఠశాల విద్యార్థులు పేర్చిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో బతుకమ్మ ఆడి సాత్నాల ప్రాజెక్ట్‌లో నిమజ్జనం చేశారు. మావల మండలంలోని వాఘాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినులు బతుకమ్మ పాటలపై నృత్యం చేశారు. తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు పాఠశాలల్లో బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటాలు, నృత్యం చేసి సందడి చేశారు. నేరడిగొండ కేజీబీవీ పాఠశాలతో పాటు నేరడిగొండ, వడూర్, వాంకిడి, తేజాపూర్, కుమారి జెడ్పీఎస్ఎస్ పాఠశాలల్లో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. బోథ్ మండలంలోని మోడల్ స్కూల్, నాగభూషణం పాఠశాల, శ్రీ సర్వతి శిశుమందిర్, వేదం పాఠశాల, కేజీబీవీ, సొనాలలోని వివేకానంద పాఠశాలలో బతుకమ్మ ఆడారు. విద్యార్థులు వేషధారణ ఆకట్టుకుంది. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు సంగీత అన్నారు. తోటి అధ్యాపకురాలతో కలిసి బతుకమ్మ ఆడారు.



ఆదిలాబాద్: బతుకమ్మలతో చిన్నారులు, టీచర్లు



తాంసి: కరంజ(టి)లో..



బోథ్: దుర్గామాత వేషధారణలో విద్యార్థి



తలమడుగు: ఖోడథ్ పాఠశాలలో..



నార్నూర్: బతుకమ్మలతో విద్యార్థినులు



జైనథ్: నిమజ్జనం చేస్తున్న ఉపాధ్యాయులు



ఆదిలాబాద్: బతుకమ్మలతో చిన్నారులు

ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి



చెక్కు అందజేస్తున్న ఆర్సీవో గంగాధర్

నార్నూర్: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆర్సీవో గంగాధర్ అన్నారు. గురువారం గాదిగూడ మండలంలోని మినీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోషకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దసరా సెలవుల సందర్భంగా ప్రభుత్వం అందించే రూ. 1050 చెక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఉజ్వల, బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మినీ గురుకులం ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉపేందర్, సర్పంచ్ మెస్రం దేవురావు, ఉపాధ్యాయులు తిరోజి, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ తులిసిరాం పాల్గొన్నారు.

సన్మానం

తలమడుగు: ఇటీవల ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా గొంటిముక్కుల ప్రేమేందర్ ఎన్నుకోవడంతో గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శేఖర్, చిన్నన్న, మోహన్, గంగాధర్, బక్కన్న, రామన్న, ప్రసాద్, గంగన్న, రాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి..

బజార్‌హత్నూర్: మండలంలోని చందునాయక్ తండా గ్రామానికి చెందిన పద్వల్ పవన్ ఇటీవల నేవీలో ఉద్యోగం సాధించి, స్వగ్రామానికి చేరుకున్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సునీల్ పద్వల్ పవన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రదీప్, జ్ఞానేశ్వర్, భీమేష్, అశోక్, గంగాధర్, సుభాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

తలమడుగు: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 13, 14, 15, తేదీల్లో నిర్వహించే జీవస్వరం స్వస్థత కూటములను విజయవంతం చేయాలని రోమన్ క్యాథలిక్ బుషప్ ప్రిన్స్ అంటోనీ అన్నారు. గురువారం మండలంలోని రుయ్యాడి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జిల్లాలోని ప్రతి ఒక్క క్రైస్తవ సోదరుడు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఫాదర్లు జోమోన్, అజ్జు, ఫిలిప్, సిస్టర్లు అంజలి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

బోథ్: మండలంలోని ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద సిబ్బంది తనిఖీలను ముమ్మరం చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి మద్యం రాకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు ఉంటే సీజ్ చేస్తామని అధికారులు ఇప్పటికే ప్రకటించారు.

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి) వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను గురువారం ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ తనిఖీ చేశారు. ఎన్నికల్లో భాగంగా సరిహద్దులోని చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాల రాకపోకలతో పాటు అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట భీంపూర్ ఎస్సై లాల్‌సింగ్ నాయక్ ఉన్నారు.



చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ నాగేందర్

ఎదులాపురం: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. గురువారం ఆర్టీసీ బస్సులతో పాటు పలు ప్రైవేటు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తీసుకువెలితే వాటికి సంబంధించి పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు.

పోరాట ఫలితమే స్థల పరిరక్షణకు చర్యలు

బేల: తమ పోరాటంతో ఆర్టీసీ అధికారులు బేల ఆర్టీసీ బస్టాండ్ స్థల పరిరక్షణకు చర్యలు తీసుకున్నారని యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. బేల ఆర్టీసీ బస్టాండ్ స్థలం ఎకరా 20 గుంటలు ఉందని, కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలతో కబ్జా చేశారని ఆరోపించారు. ఈవిషయంలో పోరాటం చేసినందుకు స్థల పరిరక్షణ కోసం రూ.6 లక్షల వ్యయంతో ప్రహారీ నిర్మాణ పనులు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, నాయకులు వాంఖడే వామన్, గుండవార్ సంజయ్, హుల్కే బాపురావు, ఎండీ అఖిల్, మడావి చంద్రకాంత్, బొక్రే శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సామ రూపేశ్‌రెడ్డి

ప్రతిఒక్కరూ బుద్ధుడి మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి: బుద్ధుడి మార్గంలో నడవాలని భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుండే సంతోష్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆశోక బుద్ధ విహార్‌లో వర్షవాస్ కార్యక్రమంలో భాగంగా మహామాయ ఉపాధిక సంఘం ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుడు, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ కరుణ, మైత్రి, శాంతితో మెలగాలని, కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారే కాంరాజ్, మహామాయ ఉపాసికా సంఘం మండల అధ్యక్షుడు మాయబాయి, బౌద్ధ ఉపాసకులు సందీప్, ప్రదీప్, గోపినాథ్ పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న భక్తులు

'అనిల్‌జాదవ్‌ను గెలిపిస్తాం'

బోథ్: బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్‌ను గెలిపిస్తామని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మణ్ సింగ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ కోసం కొట్లాడామన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

బోథ్: మండలంలోని సోనాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఏ1 పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రడాపు మధుసూధన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయలు పి.లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయులు గీతావాణి, శ్రావణి, నాగుబాయి పాల్గొన్నారు.

'బీజేపీకి రాజీనామా చేస్తాం'

నార్నూర్: బీజేపీ మండలాధ్యక్షుడు, జెడ్పీటీసీ వైఖరికి నిరసనగా బీజేపీకి రాజీనామా చేస్తామని ఎంపీటీసీ నాగోరావు అన్నారు. గురువారం గాదిగూడ మండలంలోని లోకారి(కె) గ్రామంలో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి మండలాధ్యక్షుడు, జెడ్పీటీసీ సహకరించడం లేదన్నారు. వారు వ్యవహరిస్తున్న తీరుకు రాజీనామా చేయాల్సి వస్తోందన్నారు. సమావేశంలో నటరాజ్, భీంరావు, యశ్వంతరావు, రతన్, హన్మంతరావు, మధు, కిషన్, రాము పాల్గొన్నారు.

'జిల్లా అభివృద్ధి ప్రస్తావన లేకుండానే ప్రసంగం'

ఎదులాపురం: జిల్లా అభివృద్ధి ప్రస్తావన లేకుండానే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రసంగం సాగిందని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ ఒక ప్రకటనలో అన్నారు. సభ విజయవంతం కోసం కరీంనగర్, జగిత్యాల, మెట్‌పల్లి, కిన్వాట్, మహారాష్ట్ర సరిహద్దుల నుంచి జనాలను తీసుకువచ్చారని విమర్శించారు.

ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా సతీశ్

ఉట్నూర్‌రూరల్: ఆదిలాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన తన్నీరు సతీశ్‌ను నియమించారు. తనపై నమ్మకంతో పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

సమష్టిగా పనిచేసి విజయం సాధిద్దాం

నేరడిగొండ: రానున్న ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి బోథ్ నియోజకవర్గంలో విజయ బావుటను ఎగురవేద్దామని బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. గురువారం ఇచ్చోడ, నేరడిగొండ మండలాల కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎంపీ గొడం నగేశ్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అనుచరులను కలుపుకుంటూ పనిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీలు నిమ్మల ప్రీతంరెడ్డి, రాథోడ్ సజన్, మండల కన్వీనర్లు ఏనుగు కృష్ణారెడ్డి, అల్లూరి శివారెడ్డి, నాయకులు గాడ్గే సుభాష్, పాండు, శిరీష్ రెడ్డి, పండరి, జహీర్, సాబ్లే నానక్ సింగ్, గాదె శంకర్, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

తలమడుగు: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ అన్నారు. గురువారం తన నివాసంలో రుయ్యాడి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జీవన్ రెడ్డి, నరసింహులు, కుమ్మరి శంకర్, రామకృష్ణ, పండరి, లస్మన్న, కొప్పుల రాజేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనిల్ జాదవ్

నిలిచిన నీటి సరఫరా

- సంజయ్ నగర్, రిక్షా కాలనీలకు నీటి కటకట
- పట్టించుకోని అధికారులు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీ, సంజయ్ నగర్, ఎల్‌బీఎస్ నగర్ కాలనీల్లో నీటి కటకట ఏర్పడింది. బల్దియా కుళాయిల ద్వారా నీటి సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సమస్యను పరిష్కరించేలా బల్దియా యంత్రాంగం దృష్టి సారించకపోవడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.

రోజుల తరబడి నీటి సమస్య..

సంజయ్ నగర్, రిక్షాకాలనీ, ఎల్‌బీఎస్ నగర్ కాలనీలకు నీటి సరఫరా చేసేందుకు రెండు పైప్‌లైన్లు ఉన్నాయి. మున్సిపాలిటీకి సంబంధించి పాత పైప్‌లెన్, కొత్తగా వేసిన మిషన్ భగీరథ లైన్లు కూడా ఉంది. కానీ పది రోజులుగా పైపులైన్ల ద్వారా నీటి సరఫరా జరగడం లేదు. ఆయా కాలనీలకు నీటి సరఫరా చేసే వాల్ చెడిపోవడంతో సమస్య ఏర్పడింది. చిన్నపాటి వాల్ సమస్యను మున్సిపల్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా నీటి సరఫరా నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోజుల తరబడి నీటి సరఫరా జరగకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన కార్యవర్గం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్ నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లోక ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా దుర్గం శేఖర్, రాపెల్లి పవన్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల రాజేంద్రబాబు, సహాయ కార్యదర్శులుగా ప్రవీణ్ అగర్వాల్, రాజేశ్‌కుమార్, ఉల్లాస్, కోశాధికారిగా రమేశ్ సురేందర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రాకేశ్ కోటగిరి, కార్యవర్గ సభ్యులుగా అశ్విన్ విజయకుమార్, కోలా కిరణ్ కుమార్, దీపక్ సింగ్ ఠాకూర్, రాహుల్, సలహాదారులుగా కందిలక్మారెడ్డి, దత్తాత్రేయ, మోహన్ రావు, మహేందర్, భగవాండ్లు ఎన్నుకున్నారు.



సన్మానిస్తున్న కాలనీవాసులు



ఇంటికి వెళ్లేందుకు బ్యాగులతో సిద్ధంగా విద్యార్థులు

దసరా సెలవులొచ్చాయ్..

దసరా సెలవులు శుక్రవారం నుంచి ప్రారంభం కానుండడంతో వసతి గృహాల నుంచి విద్యార్థులు ఇంటిబాట పట్టారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు వసతి గృహాలు, గురుకుల పాఠశాలల వద్ద సందడి వాతావరణం కనిపించింది. పిల్లలను తల్లిదండ్రులు వాహనాల్లో తీసుకెళ్తూ కనిపించారు. విద్యార్థులు తమ తోటి స్నేహితులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వీడ్కోలు పలికారు.

- ఆదిలాబాద్



పండుగ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న విద్యార్థులు